# ముక్కోటి వైభవం..
# ఉత్తర ద్వార దర్శనం

■ జిల్లాలో ఘనంగా వేడుకలు
■ ఆలయాల్లో జనం బారులు



ఆలయాల్లో పూజలు చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులు

ధర్మపురి, డిసెంబర్23: ముక్కోటి ఏకాదశి సందర్భంగా జిల్లాలో వేడుకలు కనులపండువగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయాన్నే ఆలయాలకు చేరుకున్న భక్తులు ఉత్తర ద్వారం దర్శనం ద్వారా వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా, ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామివారి క్షేత్రంలో వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయాన్నే 5గంటలకు వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య ధర్మపురి శ్రీమఠాధిపతి శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీసచ్చితానంద సరస్వతీ మహాస్వామి చేతులమీదుగా వైకుంఠ ద్వార దర్శనపూజ చేశారు. అనంతరం వైకుంఠ ద్వారం తెరిచి ఉత్తర ద్వారం దర్శనాన్ని ప్రారంభించారు. సచ్చితానంద స్వామిజీ వెంట ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, చెన్నూర్ ఎమ్మెల్యే జీ వివేక్ ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి మొక్కులు పూజలు చేశారు. అనంతరం ఉదయం 8గంటలకు ఉత్సవ మూర్తుల సేవలను పురవీధులతో ఊరేగించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్, ఈవో సంకటాల శ్రీనివాస్, డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ బాధినేని రాజమణి, జడ్పీటీసీ బాదినేని రాజేందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, దేవస్థానం రెనొవేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామన్న, ఇనుగంటి రమ-వెంకటేశ్వరరావు, గునిశెట్టి రవీందర్, గందె పద్మ శ్రీనివాస్, అక్కనపల్లి సురేందర్, చుక్క రవి, స్తంభంకాడి మహేశ్, గుంపుల రమేశ్, వేముల నరేశ్, సంగెం సురేశ్, జైన రాజమౌళి, పల్లెర్ల సురేందర్, వీరవేని కొమురయ్య ఉన్నారు. కాగా శేషప్ప కళావేదికపై నిర్వహించిన భక్తి సంగీత విభావరి అలరించింది.

**క్యాలెండర్ ఆవిష్కరణ**

నిజామాబాద్‌కు చెందిన బచ్చు రాము అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ముద్రించిన దేవస్థానం క్యాలెండర్‌ను విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఆవిష్కరించారు.

**దాతల ఔదార్యం**

పుష్పవేదిక అలంకరణ, సీలింగ్ ఏర్పాటుకు తుంగూరు గ్రామానికి చెందిన ఓగుల అజయ్ రూ.1.70లక్షలు, స్వామివారి వస్త్రాలను కరీంనగర్‌కు చెందిన కర్ణాకర్‌రాజు, పూల దండలను హైదరాబాద్‌కు చెంది దర్శన్ కులకర్ణి అందజేసినట్లు ఈవో తెలిపారు.

**వెంకన్న సన్నిధిలో ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్**

జగిత్యాల రూరల్, డిసెంబర్ 23: ముక్కోటి ఏకాదశి సందర్భంగా అంబారిపేటలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీచైర్మన్ దావ వసంత-సురేష్ ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు, సర్పంచులు గంగాధర్, నారాయణ, ఉప సర్పంచ్‌లు నారాయణ, శేఖర్ రెడ్డి, ఆలయ చైర్మన్ మల్లేశ్, ఆనందరావు, స్వామిరెడ్డి ఉన్నారు.

ధర్మపురి: స్వామివారికి హారతి ఇస్తున్న పండితులు

జగిత్యాల రూరల్: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

**జిల్లా కేంద్రంలోని ఆలయాల్లో**

జగిత్యాల టౌన్, డిసెంబర్ 23: జిల్లా కేంద్రంలోని శ్రీ శ్రీనివాసాంజనేయ భవానీ శంకర స్వామి దేవాలయం, అష్టలక్ష్మీ సమేత నారాయణ ఆలయం, ధరూర్ క్యాంపు, ఎల్ల అంగడి రామాలయాల్లో, పాత బస్టాండ్ సమీపంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

**అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు**

మల్యాల, డిసెంబర్ 23: కొండగట్టు అంజన్న సన్నిధి శనివారం కిక్కిరిసింది. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలిరాగా, కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అనువంశిక అర్చకులు పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వారం వద్ద ఈఓ టంకశాల వెంకటేష్ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ద్వారాన్ని తెరిచి స్వామివారి దర్శనం కల్పించారు. ఇక్కడ ఆలయ స్థానాచార్యులు కపీందర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, రంగయ్య, జితేంద్రప్రసాద్, ఉపప్రధాన అర్చకులు చిరంజీవ స్వామి, అర్చకులు , శ్రీకాంత్, అరున్, లక్ష్మన్, వేదపండితులు పెద్దన్నశర్మ, రాజేశ్వర్‌శర్మ, ఆలయ ఏఈవో బుద్ది శ్రీనివాస్, పర్యవేక్షకులు సునీల్, శ్రీనివాసశర్మ, ఆలయ ఇన్‌స్పెక్టర్లు బండ లక్ష్మారెడ్డి, సంపత్, ఆలయ పాలకమండలి సభ్యులు పుల్కం నర్సయ్య, బండపల్లి యాదగిరి, నర్సయ్య, జడ్పీటీసీ ప్రశాంతి పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పూజలు**

కొండగట్టు అంజన్న సన్నిధిలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయానికి వచ్చిన ఆయకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేయగా, అర్చకులు ఆశీర్వదించారు. ఇక్కడ స్థానాచార్యులు కపీందర్, ప్రధానార్చకులు రామకృష్ణ, ఉపప్రధాన అర్చకులు చిరంజీవస్వామి, నాయకులు దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, దొంగ ఆనందరెడ్డి, సతీష్‌రెడ్డి, లక్ష్మణాచారి, ముత్యపు శంకర్, వెల్మ లక్ష్మారెడ్డి, మిలటరీ శ్రీనివాస్, హరినాథ్, ముత్యాల నరసింహారెడ్డి, ఆగంతం వంశీధర్ ఉన్నారు.

**సారంగాపూర్, బీఆర్‌పూర్ మండలాల్లో**

సారంగాపూర్, డిసెంబర్23: బీర్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయం, తుంగూర్ శ్రీవేణుగోపాల స్వామి, కొల్వాయిలోని రామాలయం, సారంగాపూర్ మండలం రేచపల్లి శ్రీ జగన్నాథ స్వామి ఆలయం, సారంగాపూర్‌లోని సీతా రామచంద్రాలయంతో పాటు ఆయా ఆలయాలకు భక్తులు ఉదయమే చేరుకొని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారు. శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన ఉత్తర ద్వారం వద్ద అర్చకులు ప్రత్యేక పూజలు చేయగా భక్తులు ఉత్తర ద్వారా గుండా వెళ్లి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఇక పెంబట్ల శ్రీదుబ్బ రాజేశ్వర స్వామిని భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. బీర్‌పూర్ ఆలయంలో డీఎస్పీ వెంకటస్వామి దంపతులు, సారంగాపూర్ తహసీల్దార్ రమేశ్ స్వామివారిని దర్శించుకున్నారు. ఇక్కడ సారంగాపూర్, బీర్‌పూర్ ఎంపీపీలు కోల జమున, మసర్తి రమేశ్, జడ్పీ సభ్యులు మేడిపెల్లి మనోహర్ రెడ్డి, పాత పద్మ-రమేశ్, అర్చకులు పెద్ద సంతోష్ కుమార్, చిన్న సంతోస్ కుమార్, మధుకుమార్, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

**మెట్‌పల్లి పట్టణంలో ఎమ్మెల్యే పూజలు**

మారుతీనగర్, డిసెంబర్ 23: మెట్‌పల్లి పట్టణంలో పలు ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. శ్రీ కోదండరామాలయం, శ్రీ వేంకటేశ్వరాలయం, శ్రీ చెన్నకేశవాలయాల్లో గోదా రంగనాథులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజ దంపతులు పాల్గొని ఉత్తర ద్వార దర్శనం చేసుకొని ప్రత్యేకపూజలు చేపట్టారు. కాగా ఆయా ఆలయాల్లో వేదపండితులు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో మహజన్ నర్సింహులు, తిరునగరి శ్రీనివాస్‌స్వామి, ఆర్మూర్ పోచయ్య, బుచ్చిరాజం, అంజయ్య, వేదపండితులు ధరూరి కృష్ణమాచారి, శ్రీకర్, భానుమూర్తి, రాఘవాచార్యులు, వెంకటాచార్యులు, రమకాంతాచార్యులు, మెట్‌పల్లి పట్టణ పద్మశాలీ సంఘ అధ్యక్షుడు ద్యావన పెల్లి రాజారాం, సునంద, గొరిట్యాల శ్రీనివాస్, గన్నారం నర్సింహాచారి, మొరం శెట్టి, రవీందర్, లక్ష్మి, రాధ, పొట్ట ప్రేమ్, శ్రీమన్నారాయణ భక్తమండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**కోరుట్ల వేంకటేశ్వస్వామి దేవాలయంలో**

కోరుట్ల, డిసెంబర్ 23: పట్టణంలోని శ్రీ వేంకటేశ్వస్వామి దేవాలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి వేడుకలను కనుల పండుగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు భీర్నంది లక్ష్మీనర్సిం

కొండగట్టులో పూజలు చేస్తున్నఎమ్మెల్యే సత్యం

ధర్మపురిలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న విప్ అడ్లూరి, ఎమ్మెల్యే

హచార్యులు వైదిక నిర్వహణలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉత్తర ద్వారం ద్వారా స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం పురవీధుల్లో స్వామివారు పల్లకీలో ఊరేగగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ముక్కోటి ఏకాదశి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, సరోజన దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పైడివెల్లి నర్సయ్య పాల్గొన్నారు.

**పెగడపల్లి మండలంలోని ఆలయాల్లో**

పెగడపల్లి, డిసెంబర్ 23: పెగడపల్లి మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వరస్వామితో పాటు, మండలంలోని మద్దులపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి, నపంచర్ల, నామాపూర్, ఎల్లాపూర్, ఐతుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి, వెంగళాయిపేట శివ-ఆంజనేయస్వామి, బతికపల్లి భక్త మార్కండేయస్వామి తదితర ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి.

**మేడిపల్లి, భీమారం మండలాల్లో**

మేడిపల్లి, డిసెంబర్ 23 : మేడిపల్లి, భీమారం మండలాల్లోని వెంకట్రాపుపేట, కాచారం, మన్నెగూడెం, పోరుమల్ల, కట్లకుంట, కొండాపూర్, గోవిందారం గ్రామాల్లో శనివారం ముక్కోటి ఏకాదశి వేడుకలను నిర్వహించారు. భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్ మండలంలో**

మల్లాపూర్, డిసెంబర్ 23: వాల్గొండ, మల్లాపూర్, కొత్తదాంరాజ్‌పల్లి, మొగిలిపేట, రాఘవపేట, గుండంపల్లి, సాతారం, గొర్రెపల్లి, వీవీరావుపేట గ్రామాల్లోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు వేకువజాము ఉత్తర ద్వార దర్శనం కోసం పొటెత్తారు. కార్యక్రమాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, ఆలయ, వీడీసీ కమిటీల సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం మండలంలో**

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 23: గోదూర్, తిమ్మాపూర్, యామాపూర్, వేములకుర్తి, ఇబ్రహీంపట్నం, కోమటికొండాపూర్, ఎర్దండి, వర్షకొండ గ్రామాల్లోని ఆలయాల్లో వేంకటేశ్వరస్వామి భక్తులకు ఉత్తర ద్వార దర్శనమిచ్చారు. అనంతరం శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి, అలివేలు మంగ, పద్మావతి అమ్మవార్లను పల్లకీలో ఊరేగించారు. కార్యక్రమాల్లో సర్పంచులు సోమ ప్రభాకర్, నేరెళ్ల హేమలత, తలారి మనీష, సున్నం నవ్యశ్రీ, నేమూరి లత, కొప్పెల శ్రీనివాస్, లక్షణ, దొంతుల శ్యామల, ఆయా గ్రామాల దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**కొడిమ్యాల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో**

కొడిమ్యాల, డిసెంబర్ 23: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో శనివారం భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారు. ఆలయ పూజారి నాగరాజు రమేశ్ భక్తులకు స్వామి వారిని దర్శింపజేసి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఉన్నారు.

## కంగ్రాట్స్ డాక్టర్ సాబ్

**జగిత్యాల ఎమ్మెల్యేకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అభినేత శుభాకాంక్షలు**

ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న అల్ఫోర్స్ అభినేత నరేందర్‌రెడ్డి

జగిత్యాల కలెక్టరేట్, డిసెంబర్ 23: జగిత్యాల ఎమ్మెల్యేగా రెండో సారి విజయం సాధించిన డాక్టర్ ఎం. సంజయ్‌కుమార్‌ను అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వీ నరేందర్‌రెడ్డి శనివారం ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి కంగ్రాట్స్ డాక్టర్ సాబ్ అంటూ శుభాకాంక్షలు చెప్పారు.

## ఎమ్మెల్యేను కలిసి కురుమ సంఘ కార్యవర్గం

జగిత్యాల పట్టణ కురుమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిశారు. కురుమ సంఘం ఇటీవలే కొత్త కార్యవర్గంతో కొలువుదీరగా, ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కోరె గంగమల్లు, కురుమ సంఘం అధ్యక్షులు పుల్ల మల్లయ్య, కార్యదర్శి పుల్ల మహేష్, సంయుక్త కార్యదర్శి పుల్ల మల్లిఖార్జున్, కురుమ సంఘం నాయకులు పుల్ల రాజు, పుల్ల గట్టు రాజు, బండారి మల్లయ్య, పుల్ల గట్టయ్య పాల్గొన్నారు. కాగా, ఇటీవలి కాలంలో అనారోగ్య కారణాలతో దవాఖానలో చేరి చికిత్స పొందుతున్న వారిని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించారు. జగిత్యాలకు చెందిన బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు రంగు మహేశ్ కొడుకు, జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లికి చెందిన పిన్నంశెట్ట లింగయ్య అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతుండగా, ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ వెళ్లి పరామర్శించారు.

## హద్దుల తొలగింపు

**'నమస్తే'కు స్పందన**

కొడిమ్యాల, డిసెంబర్ 23: అప్పారావుపేటలో చెప్యాల ఎక్స్‌రోడ్డు నుంచి దొంగలమర్రి వెళ్లేదారిలో సర్వేనంబర్ 397/ఈ లో కొందరు అనుమతి లేకుండా లే అవుట్లు వేసి ప్లాట్లు విక్రయిస్తున్నారని శనివారం నమస్తే తెలంగాణ ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ క్రమంలో శనివారం పంచాయతీ కార్యదర్శి శ్రావంతి అక్కడికి వెళ్లి విచారణ చేపట్టారు. అనంతరం రెండెకరాల స్థలంలో వేసిన లే అవుట్‌లో హద్దురాళ్లను పంచాయతీ సిబ్బందితో పంచాయతీ సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుమతి లేకుండా లే అవుట్లు చేసి ప్లాట్లు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అందుబాటులోకి కొవిడ్ కిట్లు

మెట్‌పల్లి, డిసెంబర్ 23: మెట్‌పల్లి ప్రభుత్వ దవాఖానలో కొవిడ్-19 కిట్లు అందుబాటులో ఉన్నాయని సూపరింటెండెంట్ డాక్టర్ సాజిద్ అహ్మద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొవిడ్ పరీక్షలు చేసుకునేందుకు ప్రభుత్వ దవాఖానలో అందుబాటులో ఉన్న కిట్లను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

## బిడ్డను పుట్టింటికి తీసుకొస్తూ..

■ రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి
■ రామాజీపేటలో విషాదం

రాయికల్, డిసెంబర్ 23: బిడ్డను పుట్టింటికి తీసుకొస్తూ తండ్రి మృతిచెందిన ఘటన రాయికల్ పట్టణంలో శనివారం రాత్రి జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామాజీపేట గ్రామానికి చెందిన ద్యాగ లచ్చన్న(54) జీవనోపాధి కోసం గల్ఫ్ వెళ్లి ఇటీవలే స్వగ్రామానికి వచ్చి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. అయితే ఇటిక్యాలలో అత్తగారింట్లో ఉంటున్న కూతురు లతిక, మనమడు ఆదిశేషు, మనుమరాలు నైనికను తీసుకువచ్చేందుకు టీవీఎస్ ఎక్సెల్‌పై వెళ్లాడు. వారందరినీ బైక్‌పై ఎక్కించుకొని రామాజీపేటకు తీసుకొస్తున్నాడు. రాయికల్ పట్టణంలో లక్ష్మీ థియేటర్ సమీపంలోకి రాగానే బైక్‌ను ఎదురుగా వచ్చిన లారీ ఢీ కొట్టింది. దీంతో లచ్చన్న కిందపడి తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. కూతురు లతిక, పిల్లలు ఆదిశేషు, నైనికలు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ అజయ్ ప్రమాద తీరును పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## క్లీన్ టాయిలెట్ క్యాంపెయిన్

కోరుట్ల, డిసెంబర్ 23: స్వచ్ఛ భారత్ లో భాగంగా పట్టణంలో శనివారం విద్యార్థులతో క్లీన్ టాయిలెట్ క్యాంపెయిన్ నిర్వహించారు. స్థానిక కల్లూరు రోడ్డు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు స్వచ్ఛ సంరక్షణపై ర్యాలీ తీశారు. సమీకృత మార్కెట్‌లో కూరగాయల దుకాణాదారులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, మేనేజర్ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ మహేశ్, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకల పంపిణీ

మేడిపల్లి, డిసెంబర్ 23: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలను ఎంపీపీ దోనకంటి ఉమాదేవి పంపిణీ చేశారు. మేడిపల్లి, పోరుమల్ల, కల్వకోట, దమ్మన్నపేట చర్చుల్లోని 200 మందికి కానుకలను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు క్యాతం వరలక్ష్మి, తౌటి తిరుపతిరెడ్డి, ఆదె హన్మక్క, కాచర్ల సురేశ్, ఎంపీటీసీలు అంకం వినోద, మకిలి దాస్, ఆదె రాజన్న, తహసీల్దార్ వసంత, ఆర్ఐ రమేశ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, నాయకులు దోనకంటి రాజరత్నాకర్‌రావు, ఆదె లక్ష్మీరాజం, అంకం విజయసాగర్ పాల్గొన్నారు.

## గల్ఫ్ సంక్షేమ పథకాన్ని అమలు చేయాలి

మేడిపల్లి, డిసెంబర్ 23: కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని గల్ఫ్ ఎన్ఆర్ఐ కన్వీనర్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి కోరారు. ఈ విషయంపై శనివారం హైదరాబాద్‌లో టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ చైర్మన్ అంబాసిడర్ డాక్టర్ బీఎం వినోద్‌కుమార్‌ను కలిసి చర్చించారు. సీఎం రేవంత్‌రెడ్డి గల్ఫ్ ప్రభావిత ప్రాంత ఎమ్మెల్యేలు, గల్ఫ్ సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు మంద భీంరెడ్డి, స్వదేశ్ పరికి పండ్ల, బైర దేవ్‌యాదవ్, తేలు లక్ష్మీనర్సయ్య (బాషా), మాదం వినోద్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి అదృశ్యం

మల్యాల, డిసెంబర్ 23: మల్యాల ఎక్స్‌రోడ్ చౌరస్తాలో ఓ పానీ పూరి బండి వద్ద పనిచేసే బాలుడు కనిపించకపోవడంతో అదృశ్యం కేసు నమోదైంది. మల్యాల ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. బాలుడు పేరు యుగేంధర్ లాల్ రావత్. అతడిది రాజస్థాన్ రాష్ట్రం. ప్రస్తుతానికి జగిత్యాలలో నివాసం ఉంటూ మల్యాల ఎక్స్‌రోడ్ వద్ద పానీపూరి బండి వద్ద పనిచేస్తున్నాడు. రెండ్రోజులుగా బాలుడి ఆచూకీ కనిపిం చడం లేదు. ఈ క్రమంలో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తీగల అశోక్ 8712656830 లేదా సీఐ సెల్ నంబర్ 8712656818లో సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ఆన్‌లైన్ కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలి

**రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ జీఎస్ లత**

జగిత్యాల కలెక్టరేట్, డిసెంబర్ 23: ఆన్‌లైన్ కొనుగోళ్లపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) జీఎస్ లత సూచించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని డిసెంబర్ 24న జరుపుకుంటున్న నేపథ్యంలో కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ-కామర్స్, డిజిటల్ మార్కెట్‌లో వినియోగదారుల రక్షణ అనే అంశంపై అవగాహన కల్పించగా, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ-బిజినెస్ విస్తరించిన నేపథ్యంలో ఆన్‌లైన్‌లో కొనుగోళ్లు సర్వ సాధారణమయ్యాయని, ఈ నేపథ్యంలో మోసాలు సైతం పెరిగి పోతున్నాయన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వ్యాపారాల్లో మోసాల నివారణకు వినియోగదారుల హక్కుల రక్షణకు చట్టం ఎంతో ఉపయోగపడుతుందని, వినియోగించుకోవాలని సూచించారు. ఇక్కడ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వరరావు, తూనికలు కొలతల అధికారి హజీబ్, పౌరసరఫరాల మేనేజర్ హతీరాం, సీఎస్ డీటీ రాజేశ్, వినియోగదారుల కో ఆపరేటివ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు సిరిసిల్ల రాజేందర్‌శర్మ, ఉపాధ్యక్షులు అలుగునూరి ప్రదీప్, సభ్యులు కడార్ల రంజిత్, వ్యాపారులు పాల్గొన్నారు.

## చెకుముకి పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల, డిసెంబర్ 23: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టు షెడ్యూల్ పోస్టర్‌ను డీఈవో జగన్మోహన్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు తులసీ ఆగమయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల 8, 9, 10 తరగతుల ఇంగ్లిష్, తెలుగు మీడియం విద్యార్థులు ఈ పరీక్ష రాయవచ్చన్నారు. టెస్ట్ 3 స్థాయిల్లో నిర్వహిస్తామని, జనవరి 19న పాఠశాల, జనవరి 27న మండల స్థాయి, ఫిబ్రవరి 3న జిల్లా స్థాయి, ఫిబ్రవరి 9 నుంచి 11 దాకా రాష్ట్రస్థాయిల్లో మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో పరీక్షలు ఉంటాయన్నారు. ఇక్కడ జిల్లా సైన్స్ అధికారి బాజోజి శ్రీనివాస్, నరేందర్ రావు, మార్గం రాజేంద్రప్రసాద్, బాస రాములు, రాజయ్య, ఆడువాల రవి, గుంటుక సురేశ్, బద్ది శ్రీనివాస్ పుప్పాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు. వివరాలకు 94405 62626, 8121170190లో సంప్రదించాలన్నారు.

## చట్టాలపై అవగాహన ఉండాలి

జగిత్యాల టౌన్, డిసెంబరు 23: విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని జగిత్యాల సీనియర్ సివిల్ జడ్జి కే ప్రసాద్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కాసుగంటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదు బహుమతితో పాటు ప్రతిభా పురస్కారాలను అందించారు. అనంతరం అదనపు కలెక్టర్ బీఎస్ లత మాట్లాడుతూ, విద్యార్థినులు సామాజిక మాధ్యమాలకు ఆకర్షితులు కాకుండా అనవసర విషయాల జోలికి వెళ్లకుండా చదువుపై దృష్టిసారించాలన్నారు. అనంతరం ప్రతిభచూపిన ఏ క్రిష్ణవేణి, కే రోహిత్, మానస, పీ అనూషకు ఒక్కొక్కరికి రూ.40 వేలతో పాటు ప్రతిభా పురస్కారాలను అందించారు. ఇక్కడ ఆర్డీవో కే నరసింహమూర్తి, కాసుగంటి ట్రస్ట్ నిర్వాహకులు కాసుగంటి లక్ష్మణ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ అశోక్, అధ్యాపకులు టీ కరుణాకర్, బీ ప్రకాశ్, ఏ గోవర్ధన్, ఎన్ సందీప్, బీ అశోక్, ఏ లక్ష్మణ్, కే వేణు, డాక్టర్ వీ రాజేశం, ఆర్ రాధాక్రిష్ణ, డాక్టర్ జీ కృష్ణారెడ్డి, డాక్టర్ ఏ రవికుమార్ తోపాటు పలువురున్నారు.

## అల్ఫోర్స్‌లో మ్యాథమెటిక్స్ డే, క్రిస్మస్ కార్నివాల్

జగిత్యాల, డిసెంబర్ 23: గణిత శాస్త్రం గురించి విద్యార్థులు సమగ్రంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బీ నరేందర్ రెడ్డి సూచించారు. శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేం